నిర్ణయాత్మక శక్తి బీసీలదే..

కాసాని గెలుపుతోనే అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

కాంగ్రెస్‌కు బీసీలు బుద్ధి చెప్పాలి



చేవెళ్లలో బీసీలదే నిర్ణయాత్మక శక్తి అని బీసీ సంఘాలు పేర్కొంటున్నాయి. బీసీలోని కుల సమూహాలన్నీ ఏకతాటిపైకి వచ్చి తమ సత్తా చాటాలని బీసీ నేతలు పేర్కొంటున్నారు. బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుని బీసీ కులాల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసుకుందామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ బీసీలపై వివక్ష చూపుతూ వస్తున్నదని, అగ్ర వర్ణాలు బీసీలను రాజకీయంగానూ అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నదని బీసీ నేతలు మండిపడుతున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతామని పేర్కొన్నారు. కాసానికి టికెట్ ఇచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీ వర్గాలకు ప్రాధాన్యం కల్పించారని నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని నేతలు స్పష్టం చేశారు.

- రంగారెడ్డి, మే 5 (నమస్తే తెలంగాణ)

కాసానితోనే సమస్యలు పరిష్కారం

పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీసీల సత్తా చాటుతాం. గతంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీలుగా గెలుపొందిన ఇద్దరు నాయకులు సొంత ప్రయోజనాల కోసం ఇతర పార్టీల్లోకి వెళ్లి ఎన్నికల బరిలో నిలిచారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌కు అవకాశం కల్పించడం గొప్ప పరిణామం. బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. కాసానితోనే బీసీల సమస్యలు పరిష్కారం. *– కావలి గోపాల్ ముదిరాజ్, సోలీపేట్(షాబాద్)*

బీసీ నాయకుడికే ఓటు వేయాలి

బీఆర్ఎస్ పార్టీలో 50శాతం సీట్లు బీసీలకు కేటాయించడం సంతోషకరం. కాసాని జ్ఞానేశ్వర్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా పదవులు చేపట్టి అనేక అభివృద్ధి పనులు చేశారు. బీసీలంతా ఆలోచించి బీసీ నాయకుడికే ఓటు వేయాలి. పార్లమెంట్‌లో తెలంగాణ గొంతు వినిపించాలంటే కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలి.

– ఈదుల కృష్ణగౌడ్, బీసీనేత, నాగరగూడ(షాబాద్)

కాసానితోనే బీసీల అభ్యున్నతి..

కాసాని జ్ఞానేశ్వర్‌తోనే బీసీల అభ్యున్నతి సాధ్యం. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుండడం ఇందుకు నిదర్శనం. బీసీలను అణచివేయాలని కుట్రలు పన్నుతున్న కాంగ్రెస్, బీజేపీలను ఈ ఎన్నికల్లో ఓడించాలి. చేవెళ్ల గడ్డపై బీసీల ఐక్యత చాటుతాం.

– అనంతయ్య ముదిరాజ్,
తాండూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, గ్రామం సంగెం కుర్దు

బీసీల బలోపేతానికి కాసాని కృషి ..

బీసీ అభ్యర్థిని గెలిపించుకుంటేనే బీసీలకు న్యాయం జరుగుతుంది. అగ్ర వర్ణాల రాజకీయ నాయకులకు ఓటుతోనే బుద్ధి చెప్పాలి. కాసాని జ్ఞానేశ్వర్ బీసీ కులాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తాడు. బీసీలను అవమాన పర్చేలా మాట్లాడుతున్న ఇతర రాజకీయ పార్టీల నేతలకు ఓటుతో సమాధానం చెబుతాం. బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి పార్లమెంటుకు పంపుతాం. బీసీల గొంతుకను లోక్‌సభలో వినిపిస్తాం. *– మంత్రి వెంకటయ్య, తాండూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, దేవనూర్, యాలాల*

కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలి

చేవెళ్ల పార్లమెంటు స్థానం నుంచి బీసీ ముదిరాజ్ సామాజిక వర్గానికి బీఆర్ఎస్ పార్టీ అవకాశం కల్పించింది. బీసీలు, ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు, బడుగు బలహీన వర్గాల నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించి బీసీల సత్తాను చాటుదాం.

– పి.అనంతయ్య, మత్స్య సహకార సంఘం నాయకుడు, ముజాహిద్‌పూర్, కులకచర్ల మండలం

పార్లమెంట్‌లో బీసీల గొంతు వినిపించాలి

బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధిచేకూరింది. రాష్ట్రంలోని బీసీ కులాలు అభివృద్ధి చెందాలంటే కాసాని జ్ఞానేశ్వర్‌తోనే సాధ్యం. బీసీలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాసానికి ఓటు వేసి పార్లమెంటుకు పంపించాలి. లోక్‌సభలో బీసీల గొంతు వినిపించేందుకు ప్రజలు ఆలోచించి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలింపిచుకోవాలి. *– మతం రాజశేఖర్, మందిపల్, కులకచర్ల*

బీసీలు ఏకం కావాలి..

బీసీలం ఏకం కావాలి. ఐక్యతతోనే రాజ్యాధికారం సాధిస్తాం. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. బీసీలపై గౌరవం ఉంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాసానికి ఎంపీ టికెట్ ఇచ్చారు. ఆ గౌరవాన్ని కాపాడుకుందాం. బీసీలందరినీ కలిసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తాం. కుల సంఘాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను కలుపుకొని కాసానిని గెలిపిస్తాం.

– శశికుమార్, ఆరె కటిక సంఘం ఉపాధ్యక్షుడు

కాసాని గెలుపు కోసం కృషి చేద్దాం..

కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. బీసీల్లో ఉన్న కులాలను ఏకం చేస్తాం. చేవెళ్ల గడ్డపై గులాబీ జెండాను ఎగురవేస్తాం. 93 కులాలను ఏకం చేసి బీసీల ఐక్యత కోసం, బీసీలు రాజ్యాధికారం వైపు నడువాలి. బీసీలను అణచివేసేలా మాట్లాడే వారికి తగిన బుద్ధి చెబుతాం. బీసీల ఆత్మగౌరవాన్ని అహంకార పరులకు తాకట్టు పెట్టొద్దు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు ఖాయం.

– నాగేశ్, యాదవ సంఘం నాయకుడు

బీసీల ఐక్యతతోనే హక్కులు సాధిస్తాం..

బీసీలంతా ఐక్యతతోనే మన హక్కులను సాధించుకోగలం. చేవెళ్లలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని సత్తాచాటుదాం. కాంగ్రెస్ నాయకులు బీసీలకు దమ్ము, ధైర్యం ఉంటే చేవెళ్ల లోక్‌సభ స్థానాన్ని గెలిచి చూపించాలని సవాల్ విసరడం హేయమైన చర్య. దీన్ని తిప్పికొట్టేందుకు బీసీలంతా కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని తగిన గుణపాఠం చెప్పాలి.

– సుమన్‌గౌడ్, బండ్లగూడ

ఐక్యతతో ఓటు వేయాలి

బీసీల ముద్దుబిడ్డగా, ఉద్యమ నాయకుడిగా కాసాని జ్ఞానేశ్వర్ ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నాడు. అలాంటి నేతకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేవెళ్ల లోక్‌సభ టికెట్ కేటాయించడం ఆనందంగా ఉంది. ఐక్యతతో బీసీలమంతా కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది. కాసాని జ్ఞానేశ్వర్‌తోనే అభివృద్ధి.

–వెంకటేశ్, బండ్లగూడ

బీసీ నాయకుడినే గెలిపిస్తాం

బీసీలు రాజకీయాలకతీతంగా బీసీ అభ్యర్థి కాసానికి ఓటు వేసి గెలిపించాలి. బీసీలు అందరూ ఐక్యతతో రాజకీయ కుట్రలను తిప్పికొట్టాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే బీసీలంటే చిన్న చూపు చూసున్నది. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయనున్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఓటు వేసి కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెబుతాం.

– వెంకట్, మాదాపూర్

బీసీలను చిన్న చూపు చూస్తే ఊరుకోం..

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసానికి ఓటు వేసి గెలిపించుకుంటాం. బీసీల అందరం ఐక్యతతో ముందుకు సాగి కాంగ్రెస్ పార్టీకి బీసీల సత్తా ఏంటో చూపిస్తాం. బీసీలను చిన్న చూపు చూస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునే ప్రసక్తే లేదు. కాంగ్రెస్ పార్టీ నేతలు బీసీలపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదు. బీసీ నాయకుడు కాసానికి పూర్తి మద్దతు తెలిపి గెలిపించుకుంటాం.

– జీవన్, హఫీజ్‌పేట్



ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న జిల్లా రిటర్నింగ్ అధికారి శశాంక, అధికారులు

ఓటింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించిన జిల్లా రిటర్నింగ్ అధికారి శశాంక

రంగారెడ్డి, మే 5(నమస్తే తెలంగాణ): పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను ఆదేశించారు. మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు వీలుగా సరూర్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను రిటర్నింగ్ అధికారి శశాంక ఆదివారం పరిశీలించారు. పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఓటింగ్ సరళి వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా.. ఓటింగ్ ప్రక్రియను రిటర్నింగ్ అధికారి పరిశీలించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఓటరు హెల్ప్ లైన్ కౌంటర్ వద్దనే ఓటరు జాబితాలోని క్రమ సంఖ్య, పార్ట్ నంబర్‌ను చెక్ చేసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు మే 8 వరకు నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్, సరూర్ నగర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గుర్రంగూడలో..

మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి గుర్రంగూడలోని స్ఫూర్తి ఇంజినీరింగ్ కాలేజ్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఆదివారం జిల్లా రిటర్నింగ్ అధికారి కలెక్టర్ శశాంక సందర్శించారు. బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లలో బ్యాలెట్ పేపరు, అభ్యర్థులకు కేటాయించబడిన ఎన్నికల గుర్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు సూచనలు చేశారు. పోలింగ్ కోసం ఈవీఎంలను సిద్ధం చేయాలని, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా కమిషనింగ్ ప్రక్రియను నిర్వహించాలన్నారు. కలెక్టర్ వెంట కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్ ఉన్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి

చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు రాజేంద్రకుమార్ కటారియా పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ నారాయణరెడ్డి, అధికారులు

వికారాబాద్: సిద్దులూరులో అధికారులను అడిగి వివరాలు తెలుసుకుంటున్న సాధారణ ఎన్నికల పరిశీలకుడు రాజేంద్రకుమార్ కటారియా

వికారాబాద్, మే 5 : పకడ్బందీగా లోక్‌సభ ఎన్నికలు నిర్వహించాలని చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు రాజేంద్రకుమార్ కటారియా అన్నారు. ఆదివారం వికారాబాద్ మండలం సిద్దులూర్ గ్రామానికి వచ్చేసిన ఆయనకు కలెక్టర్ సి.నారాయణరెడ్డి, జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్‌శర్మ, ట్రైనీ కలెక్టర్ ఉమాహారతిలతో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిద్దలూర్ ప్రాథమిక పాఠశాలలో 122, 123 పోలింగ్‌స్టేషన్, వికారాబాద్ జిల్లా సంగం లక్ష్మిబాయి హై స్కూల్‌లో 137 నుంచి 140 వరకు ఉన్న పోలింగ్‌స్టేషన్లను పరిశీలించారు. తాగునీరు, ఫ్యాన్స్, విద్యుత్ వంటి కనీస సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటరు సమాచార స్లిప్‌లు పంపిణీతో పాటు పోలింగ్ తేదీని తెలుపాలని సూచించారు. అనంతరం మేరినాట్ స్కూల్‌లో ఈవీఎంల పంపిణీ, రిజిస్ట్రేషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూం తనిఖీ చేశారు. వికారాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌ను సందర్శించారు. ఆ తర్వాత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కంట్రోల్ రూం, సి విజిల్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ కేంద్రాన్ని సోషల్ మీడియా, తదితర విభాగాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ ఎన్నికల విధులు, పోలింగ్ పర్సనల్స్ ట్రైనింగ్, ఓటర్ల సమాచారం, తదితర వివరాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలకులకు వివరించారు. సమావేశంలో జడ్పీ సీఈవో సుధీర్, డీఆర్‌డీఏ శ్రీనివాస్, డీపీఆర్‌వో చెన్నమ్మ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

పెద్దేముల్ : పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు రాజేంద్రకుమార్ కటారియా, కలెక్టర్ నారాయణరెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి పరిశీలించారు. పెద్దేముల్ మండలం కందనెల్లి, యాలాల పరిధిలోని రాజీవ్ కాలనీ, తాండూరు పట్టణంలోని సాయిపూర్ ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. వారి వెంట తాండూరు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ తారా సింగ్, కిషన్ ఉన్నారు.

పరిగి పట్టణంలో..

పరిగి : పరిగి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ నెం.2లో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు రాజేంద్రకుమార్ కటారియా, కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతిలతో కలిసి పరిశీలించారు. అనంతరం పరిగి పట్టణంలోని ఇండోర్ స్టేడియంలోని ఈవీఎంల స్ట్రాంగ్‌రూమ్‌ను సందర్శించి ఈవీఎంల కమీషనింగ్ ప్రక్రియ నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఆర్‌వో వాసుచంద్ర, తహసీల్దార్ ఆనంద్‌రావు, డివిజన్ పంచాయతీ అధికారి, పరిశీలకుల లైసన్ అధికారి శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

పరిగి: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని అడిగి తెలుసుకుంటున్న పార్లమెంటరీ ఎన్నికల పరిశీలకుడు రాజేంద్రకుమార్ కటారియా

తాండూరు నియోజకవర్గంలో..

తాండూరు : తాండూరు నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను ఆదివారం చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడు రాజేంద్రకుమార్ కటారియా, కలెక్టర్ నారాయణరెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి పరిశీలించారు. పెద్దేముల్ మండలం కందనెల్లి, యాలాల పరిధిలోని రాజీవ్ కాలనీ, తాండూరు పట్టణంలోని సాయిపూర్ ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. వారి వెంట తాండూరు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ తారా సింగ్, కిషన్ ఉన్నారు.

పరిగి పట్టణంలో..

పరిగి : పరిగి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ నెం.2లో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు రాజేంద్రకుమార్ కటారియా, కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతిలతో కలిసి పరిశీలించారు. అనంతరం పరిగి పట్టణంలోని ఇండోర్ స్టేడియంలోని ఈవీఎంల స్ట్రాంగ్‌రూమ్‌ను సందర్శించి ఈవీఎంల కమీషనింగ్ ప్రక్రియ నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఆర్‌వో వాసుచంద్ర, తహసీల్దార్ ఆనంద్‌రావు, డివిజన్ పంచాయతీ అధికారి, పరిశీలకుల లైసన్ అధికారి శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం

తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

కోటబాసుపల్లిలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

తాండూరు రూరల్, మే 5 : మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు మండలం, గౌతాపూర్, అల్లాపూర్, కోటబాసుపల్లి, మల్కాపూర్, జినుగుర్తి, ఉద్దండాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ఎన్నికల్లో ఓడించాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాసానిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీసీ నాయకుడైన కాసాని 96 కులాల కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. ప్రచారంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజుగౌడ్, బీఆర్ఎస్ మండల నాయకులు రాజప్ప, వీరేందర్ గౌడ్, శకుంతల, వెంకటేశం, వసంత్‌కుమార్, మొగులప్ప, జయపాల్‌రెడ్డి, పురుషోతరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, రాకేశ్‌గౌడ్, శానప్ప, పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్ణాల అభ్యున్నతి

మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్, మే 5: సబ్బండ వర్ణాల అభ్యున్నతి బీఆర్ఎస్‌తోనే సాధ్యపడిందని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం దౌల్తాబాద్, గుండుమాల్, కొత్తపల్లి మండలాల్లో ఆయన బీఆర్ఎస్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందాయని చెప్పారు. ప్రతి 6 నెలలకు రైతుబంధు పథకాన్ని అందించి వ్యవసాయంలో రైతుల ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 5 నెలల్లోనే ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దౌల్తాబాద్, గుండుమాల్, కొత్తపల్లి మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించండి

మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

కులకచర్ల మండలంలో జోరుగా ఇంటింటికీ ప్రచారం

కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించిన పార్టీ నేతలు

పరిగి మున్సిపాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకోసం ప్రచారం నిర్వహిస్తున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

కులకచర్ల, మే 5 : బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం కులకచర్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎంపీలు గెలిస్తే పార్లమెంట్‌లో తెలంగాణ సమస్యలపై పోరాడే అవకాశముందన్నారు. అందుకోసం పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో కులకచర్ల మాజీ ఎంపీటీసీ మాలె కృష్ణయ్యగౌడ్, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు వెంకటయ్య, బుచ్చయ్య, వెంకట్‌రాములు, చుక్కయ్య, బాలు, శ్రీశైలం, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరిగిలో మాజీ ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం

పరిగి : పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకోసం పరిగి మున్సిపాల్ కేంద్రంలోని 2వ వార్డులో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతి ఒక్కరూ కారుగుర్తుకు ఓటు వేసి కాసానిని గెలిపించాలని కోరారు. ప్రచారంలో పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ ముకుంద అశోక్, నాయకులు సురేందర్‌కుమార్, రవికుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

వికారాబాద్, మే 5 : మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ధారూరు మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, కౌన్సిలర్లు అనంత్‌రెడ్డి, గోపాల్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, రాజుగుప్తా, ధారూరు మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవేందర్ పాల్గొన్నారు.